
REGD: NO. H 18 విడిప్రతి 0-20 పై. 26-3-65 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 12




60 వ జన్మదిన సందర్భంలో హైదరాబాదు రవీంద్ర భారతిలో శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారిపై కురుస్తున్న పూలవర్షం. నాటిసభకు అధ్యక్షించిన డాక్టరు బూర్గుల రామకృష్ణరావుగారు వేదికపై ఆసీనులై వున్నారు.

# ప్రధాని లాల్‌బహదూర్ రాక

## ప్రజోత్సాహం అనుపమానము, ఉజ్వలమని ఆంధ్ర ముఖ్యమంత్రి అభివర్ణన

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి హైదరాబాదుప్రజల హృదయాలపై దిగ్విజయ యాత్ర సాగించారంటే అతిశయోక్తి కాదు. ఆంధ్రరాజధానికి భారతప్రధానిగా శ్రీ శాస్త్రి రావటం యిదే మొదటిసారి. శనివారం (మార్చి 20) నాటి సాయంత్రం బేగంపేట విమానాశ్రయంలో వైమానిక దళ ప్రత్యేకవిమానం దిగినప్పటినుండి ఆయన యెటువెళ్ళినా "లాల్‌బహదూర్ శాస్త్రి జిందాబాద్" నినాదాలతో ప్రజలు ఆయనకు స్వాగతమిచ్చారు. విమానాశ్రయంనుండి ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి వరకు, అక్కడినుండి రాజేంద్రనగర్‌వెళ్లే దారిపొడుగునా వీధులకిరువైపు వేలమంది ప్రజలు బారులుతీరి నిలబొని తమ హర్షాన్ని తెలియజేశారు. జవాహర్లాల్ నెహ్రూ అనంతరం అందరి మన్ననలతో ప్రధానమంత్రిపదవి నలంకరించి, సౌమ్యుడు, ప్రతిభాశాలి అని పేరుగన్న ఈ పొట్టి మనిషిని చూడాలన్న తమ ఆకాంక్షను, జిజ్ఞాసను తీర్చుకున్నారు. మొదటిరోజున ప్రధానిని టాప్‌వేసిన కారులో తీసికెళ్లారు. ఇది యెందరో ప్రజలకు నిరాశను కలిగించింది. ఒక స్థానిక పత్రికాకార్యాలయానికి ఎందరోవచ్చి తమ నిరాశను వ్యక్తంచేసివెళ్లారు. ఇది గమనించి, అధికార్లు మరునాడు టాప్‌లేనికారు వద్వారో విశ్వసనీయమైన వర్గాలద్వారా ఇంకా తెలియలేదు. కాని ఉభయులకూ ఇష్టులైనవారు తలకొకవిధంగా కథలుచెబుతారు. ఎంతవరకు నమ్మవచ్చునో తెలి



యదు. కాని, ఆంధ్రకు ప్రధాని మొదటిసారిగా వచ్చినప్పుడు ఈనాయకులు వుభయులూ కూడావుండడం గమనార్హమైనదని వేరే చెప్పనక్కరలేదు.

నెహ్రూగారి సంప్రదాయంప్రకారమే శాస్త్రిగారికికూడా అయనిక్కడ గడిపిన 24 గంటల్లో అనేక కార్యక్రమాలను యేర్పాటుచేశారు. వచ్చినరోజునే ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజికి వెళ్లారు. అక్కడినుండి నగరానికి 8 మైళ్ల దూరంలోవున్న రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవంచేశారు. ఈ విశ్వవిద్యాలయం పని ప్రారంభించి అప్పుడే ఏడాది కావస్తున్నది. భారతప్రధానిచేత ప్రారంభోత్సవం చేయించామన్న ఖ్యాతికోసమే తప్ప ప్రధాని రాజధానికి వస్తున్నారుగనుక ఏదైనా కార్యక్రమం యేర్పాటుచేయాలని చేసినట్లుగా వుంది. ఈ ప్రారంభోత్సవంలో వొక చిన్న సంఘటన జరిగింది. ఈ విశ్వకళా పరిషత్‌కు సహాయంచేస్తున్న "యు.యస్. ఎయిడ్"సంస్థ అధికారి మెక్‌నాటన్ తమ ఇంగ్లీషు ప్రసంగాన్ని చదువుతూ, "ఇన్‌ఫ్లేషన్ అఫ్ లీడర్స్" (నాయకోల్బణం) అని అన్నారు. ఆ సభలో

—తరువాత 12వ పేజీలో

## ద్రవ్యోల్బణం-నాయకోల్బణం

ప్రధాని రాకపోకలకోసంవుపయోగించారు.

ఇందరుప్రజలు స్వయంగావచ్చి,సాత్వ్రధానిపట్ల తమశ్రద్ధాభక్తులు ప్రదర్శిస్తారని ప్రదేశకాంగ్రెస్ నాయకులుగాని,ముఖ్యమంత్రిగాని అనుకోలేదు. నిజాంకాలేజీ గ్రౌండ్సులో జరిగిన బహిరంగసభకు శ్రీనెహ్రూసభలకువలెనేదాదాపు50,000మంది ప్రజలువచ్చారు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రజల ఈ వుత్సాహాన్ని "అనుపమైనదీ, ఉజ్వలమైనదీ" నని వర్ణించారు. ఇందుకు ముఖ్యమైనకారణం, కొత్తప్రధానిని చూడాలి, దర్శించాలన్న జిజ్ఞాస కావచ్చును. దానికితోడుగా, శాస్త్రిగారిపై ప్రజలఅభిమానంకూడాకారణంకావచ్చును.

శ్రీ శాస్త్రి రాకసందర్భంలో, రాజకీయ పరిశీలకులను ఆకర్షించిన ఒక విషయం, ఆయనవెంట ఆంధ్రమంత్రులైన సంజీవరెడ్డి, సంజీవయ్యగారలు రావడం. ప్రధానమంత్రి పాల్గొన్న ముఖ్యమైన కార్యక్రమాల్లో వీరుఉభయులుకూడా, ఆయన కిరువైపులా ఆసీనులు కావడం. వీరే ఆయన వెంట వచ్చారో, లేక ఆయనే వీరిని తీసుకొని

# రివిన్యూమంత్రి బావమరదికి పార్లమెంటు అభ్యర్థిత్వం!

( మా హైదరాబాదు విలేఖరి )

రాష్ట్రకాంగ్రెసు ఎన్నికలసంఘం ఆదివారం రాత్రి ఇక్కడ సమావేశమై, మధుసూదనరావుగారి నిర్యాణంవల్ల ఖాళీపడిన మహబూబాబాదు లోకసభస్థానానికి రివిన్యూమంత్రి రామచంద్రారెడ్డిగారి బావమరదైన సురేంద్రరెడ్డిగారిని కాంగ్రెస్ అభ్యర్థిగా సిఫార్సుచేసింది. నీలం సంజీవరెడ్డిగారు గనుక పట్టుపట్టకపోయినట్లయితే ఈ నిర్ణయం కనీసం ఏకగ్రీవంగా జరిగేది కాదు. తమఅల్లుణ్ణి తనుఖాళీచేసిన అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా నిర్ణయింపజేసిన తరువాత, రామచంద్రారెడ్డిగారినెలా అసంతృప్తిపరచగలరు? ఫోన్‌కాంగ్రెస్ అభ్యర్థి, మహబూబాబాద్ కాంగ్రెస్‌అభ్యర్థి ఉభయులకూఅనుకూలంగావున్న యోగ్యతఒక్కటే.

—తరువాత 7 వ పేజీలో




నెల్లూరు శ్రీనివాస మహల్‌లో

డి. వి. యస్. ప్రొడక్షన్సువారి

## మంగమ్మ శపథం

బహుకాలం మిమ్ముల వదలని మధుర స్మృతులను చేకూర్చే కళానైపుణ్యం

మీరు యీనాడే చూడండి.

సంగీతం: టి. వి. రాజు, దర్శకత్వం: బి. విఠలాచార్య, నిర్మాత: డి. వి. యస్. రాజు

యన్. టి. రామారావు, రేలంగి, రాజనాల, జమున, గిరిజ, రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి నటించారు.

# పత్రికాలోకం

## —— నెదర్లాండ్స్ ——

# వ్యవసాయంలో అణుశక్తి

అప్పుతన తోటలోనే నీలిరంగు గులాబి పుష్పాలను తమకు బహూకరించడంచూచి డచ్ వనితలు ఆశ్చర్యపడవలసిన అవసరంవుండదు. ఇదొక తమాషాఅనే అభిప్రాయం ముందుగా కలగవచ్చు. అది కాగితం పూలుగా భ్రమించవచ్చు. కాని అవి నిజానికి నిజమైనగులాబీలు. బహుశా అదేకాలంలో కూరగాయలమార్కెట్లో పసుపు పచ్చని రాముములగకాయలు, ముదురుఊదావర్ణంగల ఆపిల్సు కూడా అమ్మకానికి వచ్చు. ఇవన్నీ ఒక కొత్తవరిణామానికి చిహ్నాలు. వ్యవసాయంలో పరమాణుశక్తివినియోగఫలితాలు.

అణుశక్తినిగురించి వినగానే, అది మానవజీవిత సమూహ విధ్వంసకారి అని భావిస్తాము. కాని దానితో పాటు యిది మానవాభ్యుదయానికి, సంపన్నతకుకూడా వుపయోగపడగలదని నొక్కివక్కాణించవలసివుంది. ఈసంగతే జబీవల దర్పి వట్టణముఅయిన వాజెనింజెన్‌లోకూడా పునరుద్ఘాటన జరిగింది. వ్యవసాయరంగంలో శాస్త్రీయపరిశోధనలకు ఈ పట్టణం జగత్ప్రసిద్ధిచెందింది. అందువల్లనే అది డచ్ వారికి గర్వకారణంగావుంది.

ఈమధ్య ఈ పట్టణంలో వ్యవసాయంలో పరమాణుశక్తి వినియోగావకాశాల పరిశోధనసంస్థకు ప్రారంభోత్సవం జరిగింది. డచ్ ప్రముఖులు, విదేశ ప్రతినిధులు హాజరైనారు. ఐరోపా పరమాణుశక్తి సంస్థ అధ్యక్షుడు పెర్రీ చాటినెట్ ప్రారంభోత్సవంచేశాడు. వ్యవసాయంలో పరమాణుశక్తి వినియోగావకాశాల పరిశోధనకు అనువుగా ఇక్కడవున్నన్ని వసతులు మరెక్కడాలేవు. ఈ పరిశోధకసంస్థ విభాగాన్ని 1957 లో స్థాపించారు. 100 ఎకరాల విస్తీర్ణంలో 1960 లో దీని కేంద్రకార్యాలయం ప్రారంభమైంది. 1963 ఏప్రెల్ 9 న యిక్కడి రియాక్టర్ పనిచేయుటం ప్రారంభించింది. విత్తనాలు, పుష్పాలు, చిన్నమొక్కలు, జంతువులు వగైరాలమీద అణుశక్తిప్రభావ పరిశీలనకు ఒక ఎక్స్‌రే పరికరం, ఆహారసమస్యల పరిశోధనకు వొక ఎలక్ట్రాన్ జనరేటర్, ఆహారం నిల్వపద్ధతులు తెలుసుకొనడానికి రెండు 'గామా' కిరణ ప్రసారకయంత్రాలు యిక్కడవున్నాయి.

ఈ ఏర్పాట్లన్నీ మనంగావున్నమాట నిజం. అయితే ఆశ్చర్యంకలిగించే నీలపు గులాబీలు, పచ్చని రామములగకాయల సంగతి యేమిటన్నప్రశ్న, 'ఇర్రేడియేషన్' అంటే ఏమిటన్న అనుమానాలు పాఠకులకు కలగవచ్చు. ముందుగా 'ఇర్రేడియేషన్' అనేదానినిగురించి తెలుసుకొనడం

—కొరవ 11 వ పేజీలో

# గ్రంథ సమీక్ష

కౌతా రామమోహనశాస్త్రిగారి

## చిన్నపిల్లల డ్రాయింగ్ పుస్తకాలు

1. పుష్పాలు - పత్రాలు
(Flowers & Leaves from nature)

2. ముగ్గులు
(Kolam designs)

కౌఅర్సీ ఫ్రీ హ్యాండ్ డ్రాయింగ్ పుస్తకాలు
(Kowarsi Free-hand drawing books)

రేఖా చిత్రకారులు: శ్రీ కౌతా రామమోహనశాస్త్రి; ప్రాప్తిస్థానం: కావలికాలేజి, కావలి, నెల్లూరుజిల్లా; మొదటిపుస్తకం వెల: 0–50 పై; రెండవపుస్తకం: 0–70 పైసలు.

"పాపం, పుణ్యం, ప్రపంచమార్గం,
కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీఎరుగని పూవుల్లారా!
అయిదారేడుల పాపల్లారా!
మెరుపు మెరిస్తే,
వాన కురిస్తే,
ఆకసమున హరి విల్లు విరిస్తే
అవి మీకేనని ఆనందించే
కూనల్లారా..."

పసిపిల్లల తత్వాన్ని యెంతో మనోహరంగా గానంచేశాడు శ్రీశ్రీ "శైశవగీతి" అనే గేయంలో! ఈ తత్వాన్ని దృష్టిలో పెట్టుకొని మన బాలల విద్యావిధానం రూపొందితే యెంత బాగుంటుంది?

నేడు మనదేశంలో దాదాపు ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలంటూ యేర్పడి బాలలు, బాలికలు అక్షరాస్యులవుతున్నారు. ఈ అక్షరాస్యులవుతున్న బాలబాలికలకు కావలసిన సాహిత్యంమాత్రం కరువుగావుంది. వారి జ్ఞానదాహాన్నితీర్చే పుస్తకాలు తగినట్టుగా రావడంలేదు.

'బాల సాహిత్యం – బాలల పుస్తకాలు' అని ప్రత్యేకశాఖలుగా యిప్పుడిప్పుడే యేర్పడి కొంత కృషి జరుగుతున్నా, చెప్పుకోదగిన అభివృద్ధిమాత్రం గోచరం కావడంలేదు.

విదేశాల్లో యీశాఖలో యెంతోకృషి జరుగుతున్నది. పరిపుష్టమైన బాలసాహిత్యము శాఖోపశాఖలుగా విస్తరిల్లుతున్నది. ప్రతిసంవత్సరం వేలసంఖ్యలో బాలల పుస్తకాలు ప్రచురిస్తున్నారు. "టైమ్సు లిటరరీ సప్లిమెంటు" పత్రికవారే గత సంవత్సరంలో రెండుసార్లు 'బాలసాహిత్యం అనుబంధాలు' ప్రచురించారు. ఎన్నోఆసక్తికరమైన సంగతులు వెల్లడించారు. అక్కడ ప్రతి ప్రాథమికపాఠశాలకు వొక బాలల గ్రంథాలయమంటూ వొకటి వుండడం, పిల్లలచేత వారిఆసక్తిని ఆకర్షించే పుస్తకాలు చదివించడం జరుగుతున్నది.

ఇక్కడ మనకు కాలేజీల్లోనే తగిన గ్రంథాలయాలు, పఠనమందిరాలు అంటూ లేనప్పుడు ఇక ప్రాథమికపాఠశాలలగతి దేవుడెరుగు. హైస్కూళ్లలో లైబ్రరీలకని కొంత నిధి ప్రత్యేకంగావున్నా పఠనమందిరమంటూ వొకటి వుండి, దాంట్లో పిల్లలుకూర్చొనిచదువుకునే వీలంటూవుండే హైస్కూలువొక్కటి మచ్చుకైనా కనపడదు. ఇట్లా జరిగిపోతూవున్నాయి మన విద్యాసంస్థలు. దిక్కుమాలిన పాశ్చాత్యపుస్తకాలబరువు మోయలేక, కూటివిద్యలు నేర్చుకొంటూవున్నారు మనపిల్లలు.

ఇట్లాంటి వాతావరణంమధ్య మన స్కూళ్ళలో బాలలచిత్రలేఖనాభ్యాసనమనే దృష్టి మనపాఠశాలల్లో పరిఢవిల్లుతుందనుకోవడంపొరపాటు. డ్రాయింగ్‌టీచర్లుఅంటూ వున్నారుగాని, రూళ్ళకర్రలుతీసుకొని పిల్లలను బాదుతూ వుంటారు గనుక వారికి డ్రాయింగ్‌రేఖలూరావు, చిత్రలేఖనమూ అబ్బదు. కౌతా రామమోహనశాస్త్రిగారి పై రెండు డ్రాయింగుపుస్తకాలు యీ కొరతను తీరుస్తున్నాయి.

పువ్వులు, ఆకుల బొమ్మలువేసి ప్రతి పేజిలోక్రింద భాగం ఖాళీగావుంచారు, ఆ ఖాళీభాగంలో పిల్లలు వాటినిచూసి వేసుకోడానికివీలుగా. కౌతాగారు సంప్రదాయమెరిగిన చిత్రకారులుగనుక, పిల్లల మనస్తత్వ మెరిగిన మనిషి గనుక నిత్యమూ

—కొరవ 9 వ పేజీలో


కోరమాండల్

గ్రోమోర్

# అమ్మోఫాస్ ఫెర్టిలైజర్ 20:20
# అధికమైన మంచి పంటల కొరకు

గ్రోమోర్ అమ్మోఫాస్ సరియైన పాళ్లలో నైట్రొజన్ మరియు ఫాస్ఫారిక్ ఏసిడ్ కల్గిన అత్యుత్తమమైన మిశ్రమపు యెరువు. అన్ని పంటలకు వేరువేరు పరిమాణములలో అవి కావలయును. గ్రోమోర్ అమ్మోఫాస్ వాడినయెడల అధికమైన మంచి పంటలు లభించును. అనేక యితర రసాయనిక ఎరువులవలెగాక, గ్రోమోర్ వాడుటకు సులభమైనది మరియు ఖరీదు తక్కువ. గ్రోమోర్ వాడుటవలన నైట్రొజన్ మరియు ఫాస్ఫారిక్ ఏసిడ్, రెండూ ఒక్కసారే వెయ్యడం జరుగుతుంది. ఎందువల్లననగా, దానిలో 20% నైట్రొజన్ మరియు 20% ఫాస్ఫారిక్ ఏసిడ్ నీటిలో కరిగే రూపములో వున్నాయి.

- గ్రోమోర్ అమ్మోఫాస్ మొక్కలకు అత్యుత్తమమైన పోషక పదార్థములను అందిస్తూవుంటుంది. ఎందుకనగా ఇది చిన్న గుళ్ళ రూపములో నున్నది. ఇతర పొడి రూపములో నుండు ఎరువుల గాలికి ఎగిరిపోయి కొద్దికాలమే మొక్కలకు లభ్యపడుతవి.
- గ్రోమోర్ అమ్మోఫాస్ నీటిలో బాగా కరుగును. కావున భూమిలో సూపర్ ఫాస్ఫేట్‌కన్న త్వరగా పనిచేయును.
- గ్రోమోర్ అమ్మోఫాస్ వాడునప్పుడు, నిలువయుంచినప్పుడు సహజ స్థితిలో నుండును.
- గ్రోమోర్ అమ్మోఫాస్‌ను కల్తీచేయుటకు సాధ్యముకాదు. ఎందువల్లననగా అది గుళ్ళవలె నుండును.
- గ్రోమోర్ అమ్మోఫాస్‌కు వాసన వుండదు.

**ఉచితం** భూకామందులు మరియు వ్యవసాయదారులు, కోరమాండల్ వారి ఉచిత సలహానిచ్చు బ్యూరో యొక్క సహాయమును పొందండి. భూసార పరీక్ష మరియు ఎరువుల వాడకమును గురించి వెంటనే సలహాకొరకు ఈ క్రింది ఎడ్రస్‌కు వ్రాయండి.

డిపార్ట్‌మెంట్ అగ్రాన్ 7, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ 86, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్.

కోరమాండల్ గ్రోమోర్, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కొరకు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్‌చే పంపిణీ చేయబడుచున్నది. ఏజెన్సీ వివరములకు: మెసర్స్. ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్ వారిని పై ఎడ్రస్‌వద్ద కలుసుకోండి లేక వ్రాయండి.

O. 35-TEL

